www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 20 ఫిబ్రవరి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

**ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి**



2

## ట్రాఫిక్‌తో ప్రజల పరేషాన్

**ప్రధాన రహదారిపై నిలిపిన వాహనాలు..**

**వాహనదారులకు తప్పని తిప్పలు...**





**పరకాల ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్) :** పరకాల పట్టణ కేంద్రంలో హుజురాబాద్ రోడ్డు ప్రధాన రహదారిపై వాహనాలు నిలపడం వలన ట్రాఫిక్ పెద్ద ఎత్తున అంతరాయం ఏర్పడింది. సోమవారం వి ఎస్ ఆర్ ఫ్యామిలీ మార్ట్ ప్రారంభోత్సవం కావడం వలన వాహనాలు ప్రధాన రహదారిపై నిలిపి కొనుగోలుదారులు షాపులోకి వెళ్లడం వలన రోడ్డుపై వాహనదారులు వెళ్లాలంటే పెద్ద ఎత్తున ట్రాఫిక్ అంతరాయంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చట్టాన్ని చుట్టంగా మార్చుకొని వాహనాలు రహదారులపై నిలిపి రోడ్డుపై వెళ్లే వాహనదారులకు ఇబ్బంది కలిగించకుండా ప్రమాదాలు జరగక ముందే అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు వాపోతున్నారు.



## పల్లెపల్లెకు డోర్ టు డోర్ లిక్కర్ సరఫరా

**మూడు పూలు ఆరు కాయలుగా సాగుతున్న లిక్కర్ దందా**

**ఇష్టానుసారంగా చెలరేగిపోతున్న సిండికేట్ దారులు**

**డోర్నకల్, ఫిబ్రవరి 19(నినాదం న్యూస్):** మూడు పూలు ఆరు కాయలుగా సాగుతున్న మరిపెడ మండలంలోని సిండికేట్ లిక్కర్ దందా పల్లె పల్లెకు ఆటోలలో లిక్కర్ ను తరలిస్తూ లాభర్జనే ధ్యేయంగా ప్రతి బాటిల్ పై 15 నుండి 20 రూపాయల వరకు వసూళ్లు చేస్తున్నారు.ఎక్సైజ్ శాఖ అధికారులకు మామూళ్లు అందజేస్తున్నామని బాహటం గానే సిండికేట్ దారులు చెప్తున్నారు.సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు విచారణ చేసినా మంజునాథ వైన్స్ పై ఎలాంటి చర్యలు చేపట్టలేదని ప్రజలు అనుకుంటున్నారు.

**వైన్ షాపులో నిల్ బెల్ట్ షాపులో ఫుల్..**

మహబూబాబాద్ జిల్లాలోని అన్ని మండలాల్లోని వైన్ షాపుల్లో కింగ్ ఫిషర్ లైట్, స్ట్రాంగ్ బీర్లు లభిస్తాయి.కానీ ఒక్క మరిపెడ మండలంలోని ఏ వైన్ షాపులో కూడా అలాంటి బీరు లభించదు.కానీ బెల్టు షాపుల్లో దర్శనమిస్తుంటాయి.అధిక లాభర్జన చూసుకొని బెల్ట్ షాపులకే అమ్మడానికే ఇష్టపడుతుంటారు సిండికేట్ దారులు ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ విషయంపై కూడా విచరణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు అనుకుంటున్నారు.

## ఎండిపోతున్న పొలాలను కాపాడాలి

### రైతు సంఘం జిల్లా వర్కింగ్ అధ్యక్షులు బంటు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19:-(నినాదం న్యూస్):** మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో బోరు బావుల కింద ఎండిపోయిన పొలాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు పరిశీలించి మాట్లాడుతూ యాసంగి బోర్ల లో బావులలో డిసెంబర్ జనవరిలో సాగునీరు ఆశాజనకంగా ఉండటంలో రైతులు వరి నాట్లు పెట్టినారు రైతులు వర్షం ఏమైనా పడదా పావులలో బోర్లలో నీళ్లు రావా అని ఆకాశం వైపు చూస్తా ఉన్నారు ఇవాళ భూగర్భ జలాలు పూర్తిస్థాయిలో తగ్గటం వలన బావులలో నీరు చుక్క లేదు బోర్లలో అడుగంటకపోయి బోరు పోసే పరిస్థితి లేదు ఇవాళ రైతులు పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదు ఇప్పుడు మేము చూస్తున్న పొలం పొట్ట దశలో వెండి పోయినది రైతులు ఏం చేయాలో తెలియని పరిస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచినచేసి ఒక 10 రోజులపాటు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా తడకమళ్ళ లాకు లా వరకు అన్ని కాలువలకు నీరు వదిలి కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ప్రజా ప్రతినిధుల మీద ఉందన్నారు సాగునీరు వదలని పక్షంలో ప్రభుత్వ అధికారులు అన్ని గ్రామాలు తిరిగి నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలన చేసి రైతులు పెట్టిన పెట్టుబడి ఇవ్వాలని వారన్నారు. కొన్ని ప్రాంతాలలో కౌలు రైతులు కౌలు చేసి పూర్తిస్థాయిలో పెట్టుబడి పెట్టి ఎండిపోయే పరిస్థితి ఉన్నదని ఆ రైతులు ఏం చేయాలో తెలియడం లేదన్నారు ప్రభుత్వ అధికారులు కౌలు కు పొలాలు చేసి నష్టపోయిన రైతులను గుర్తించి వారికి కూడా నష్ట పరిహార ఇవ్వాలని వారన్నారు లేనిపక్షంలో రైతులను సమీకరణ చేసి రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో నష్టపోయిన రైతులు, రైతు సంఘం నాయకులు గువ్వల వెంకటయ్య, అప్పన బోయిన పురుషోత్తం ఆకిటి రామస్వామి గువ్వల అంజయ్య గువ్వల మట్టయ్య దుండిగాల వెంకటయ్య డి వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి

● జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 నినాదం న్యూస్** సోమవారం జయశంకర్ భూపాలపల్లి నూతన కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ చాంబర్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 26 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు మరియు ప్రజలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



**సిర్పూర్(నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజకవర్గంలోని వివిధ మండల కేంద్రాలతో సహా గ్రామాలలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. కౌటాల మండల కేంద్రంలోని ఆరే సంఘ భవనంలో శివాజీ జెండాను ఆరే సంఘం అధ్యక్షుడు వసంతరావు ఆవిష్కరించారు. అదేవిధంగా చింతలమానేపల్లి, బెజ్జూరు, సిర్పూర్, కౌటాల, కాగజ్నగర్ మండలాల్లోని వివిధ గ్రామాలలో ఆరే సంఘం నాయకులు శివాజీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండలాల, గ్రామాల ఆరే సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కి వినతిపత్రం అందజేసిన మంథని ఎంపీపీ



**మంథని ఫిబ్రవరి 19( నినాదం న్యూస్):** మంథనిలో ప్రజావాణి కార్యక్రమములో భాగంగా సోమవారం మంథని ఎంపీపీ కొండా శంకర్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. మంథని వ్యవసాయ కార్యాలయం శిథిలవస్థకు చేరుకుని రైతులకు, అధికారుల విధులకు ఇబ్బందులు కలుగడం వలన నూతన భవనాన్ని కలెక్టర్ నిధులనుంచి మంజూరు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సూపర్డెంట్ సీనియర్ అసిస్టెంట్ త్వరగా నియమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ స్వరూప్ రెడ్డి ఎంపీటీసీ గుమ్మడి సత్యవతి రాజయ్య ఊదరి లక్ష్మీ లచ్చన్న లు పాల్గొన్నారు.

# ధైర్యసాహసాలకు.. వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ

● కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల, ఫిబ్రవరి 19(నినాదం న్యూస్):** ధైర్య సాహసాలకు.. వీరత్వానికి చత్రపతి శివాజీ ప్రతిక కరీంనగర్ పట్టపదుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల మండలం గుట్రాజ్ పల్లిలో శివాజీ విగ్రహ ఆవిష్కరణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుట్రాజ్ పల్లిలో రామాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తా అని పేర్కొన్నారు.అందరికి ఆదర్శప్రాయుడు శ్రీరామచంద్రమూర్తి అని అన్నారు.జగిత్యాల రూరల్ మండలం గుట్రాజ్ పల్లిలో ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, స్థానిక నాయకులు, శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.గ్రామంలో శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడంపై గ్రామస్తులను అభినందించారు. వీరత్వానికి మారుపేరు శివాజీ.. తమ హక్కుల సాధన కోసం పోరాటం చేసిన పోరాట యోధుడు అని తెలిపారు. మొఘలు సామ్రాజ్యవాదాన్ని ఎదురించి, నిలబడిన శివాజీ జీవితం అందరికి ఆదర్శప్రాయం అని అన్నారు. శివాజీ హిందూ దేవాలయాల పరిరక్షణతోపాటు ఇతర మతాలను గౌరవించారన్నారు. హిందూ సామ్రాజ్య విస్తరణలో భాగంగా అన్ని మతాల వారికి సైన్యంలో ఉద్యోగాలు కల్పించి, పరమత సహనం పాటించారని కొనియాడారు.ఈ గ్రామంతో తనకు తాను పంచాయతీ సమితీ కాలం నుండే అనుబంధం ఉందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మేయర్‌ను కలిసిన తెలంగాణ స్మాల్ ట్రేడర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**కరీంనగర్, ఫిబ్రవరి 19(నినాదం న్యూస్ ):** ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రహారి గోడకు ఆనుకొని నగరపాలక సంస్థ ద్వారా నిర్మాణం చేసిన షెటర్లను గతంలో ఇచ్చిన హామీ ప్రకారం అక్కడ గతంలో వ్యాపార ఉపాధి కోల్పోయిన పేద వారికే తిరిగి కేటాయిస్తామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు స్పష్టం చేశారు. కరీంనగర్ నగర్ లో ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్ వద్ద వ్యాపారం చేస్తున్న తెలంగాణ స్మాల్ ట్రేడర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చిరు వ్యాపారులు సోమవారం రోజు 33 వ డివిజన్ భగత్ నగర్ క్యాంపు కార్యాలయంలో మేయర్ యాదగిరి సునీల్ రావు ను కలిసారు. సివిల్ హాస్పిటల్ ఆనుకొని నగరపాలక సంస్థ ద్వారా నూతనంగా నిర్మాణం చేసిన షెటర్లను గతంలో అక్కడ వ్యాపారం చేసి ఉపాధి కోల్పోయిన వారికే ఇవ్వాలని వినతి ప్రత్రం అందజేసి మేయర్ యాదగిరి సునీల్ రావు ను కోరారు. దీంతో మేయర్ గతం నుండి అక్కడే వ్యాపారం చేస్తున్న పేద చిరు వ్యాపారులకే మొదటి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ,మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ల సహకారం తో నగరంలోని సివిల్ హాస్పిటల్ పహారి గోడ కు ఆనుకొని నగరపాలక సంస్థ ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించి చిరు వ్యాపారులు వ్యాపారం చేస్కునేలా పేద వారి కోసం 126 షెటర్లను నిర్మాణం చేశామన్నారు. నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితిని పెంచడంలో భాగంగా చక్కటి షెటర్లను నిర్మాణం చేశామని తెలిపారు. నగరపాలక సంస్థ వాటిని అద్దె ప్రాతిపదికన ఇచ్చేందుకు తగిన నిర్ణయం తీస్కుందని స్పష్టం చేశారు. షెటర్ల నిర్మాణం పూర్తైనా ప్రస్తుతం ఇండివిజల్ గా విద్యుత్ మీటర్ కనెక్షన్ ఇవ్వాల్సి ఉందని ఆ దిశగా చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రతి షెటర్ ను నగరపాలక సంస్థ కమీషనర్ పేరుతో కేటాయించడం జరుగుతుంది దానికి సంబంధించిన పూర్తి విధి విధానాల విషయంలో తగిన నిర్ణయం తీస్కోవాల్సి ఉందన్నారు.నిర్మాణం చేసిన షెటర్లలో గత 30 సంవత్సరాలుగా అక్కడ చిరు వ్యాపారం చేసి... షెటర్ల నిర్మాణం సమయంలో ఉపాధి కోల్పోయిన వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చిన తర్వాతే మిగితా పేద వారికి కేటాయిస్తామన్నారు. గతంలో అక్కడ వ్యాపార ఉపాధి కోల్పోయిన నిజమైన పేద అర్హులకు ఎలాంటి అన్యాయం జరగకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వారికి కేటాయించిన తర్వాతే మిగితా పేద చిరు వ్యాపారులకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్మాల్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

## పోటీతత్వంతో విజయం సాధించాలి

● ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి



**మల్యాల,ఫిబ్రవరి 19 ( నినాదం న్యూస్) :** పోటీ తత్వంతో విజయం సాధించి తల్లిదండ్రుల కోరికలు నెరవేర్చాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత కె.వి నరేందర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమవారం మల్యాల ఎక్స్ రోడ్ వద్ద గల ఆల్ఫోర్స్ పాఠశాలలో తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు ఇచ్చిన వీడ్కోలు సమావేశంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించాలని, తరగతి గదుల్లో నేర్చుకున్న విషయాలను ఉపాధ్యాయులు చూపెట్టిన మార్గాలను అనుసరించుతూ నూతన ఉరవడికి కృషి చేయాలని కోరారు. ప్రస్తుత ఉపాధ్యాయ ప్రపంచంలో భారతదేశానికి ప్రత్యేకమైన స్థానం ఉన్నదని, ఇతర దేశాలకు సలహాలు ఇవ్వడంలో అగ్ర భాగాన ఉన్నదని గుర్తు చేశారు. తల్లిదండ్రులు రాత్రింబవళ్లు కష్టపడి మనకు కావాల్సింది సమకూర్చి సంతృప్తి పరుస్తున్నారని, వారి నమ్మకాన్ని మమ్ము చేయకుండా చక్కగా చదువుకొని ఉన్నత మార్గంలో నడవాలని అన్నారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలు రాసి సంచల విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు నాటికలు, గేయాలు అలరించాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి



**కరీంనగర్,:ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్ )** కరీంనగర్ లోని బైపాస్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద చత్తీస్ గఢ్ కు చెందిన లారీ ఢీకొని 19 సంవత్సరాల దియా పటేల్ అనే విద్యార్థిని ఈరోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది.గుజరాత్ నుంచి వచ్చి కొద్ది సంవత్సరాల నుండి గోపాల్ పూర్ లో నివాసం ఉంటు న్నారు తండ్రి రాజీవ్ పటేల్.మృతురాలు దియా పటేల్ ఆల్ ఫోర్స్ కాలేజీలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది.కరీంనగర్ ఫ్లైఓవర్ కింద సర్కిల్ నుండి ఎలక్ట్రానిక్ స్కూటీపై బైపాస్ కి మలుపు తిరుగు తుండగా గోదావరి ఖని నుండి హైదరాబాద్ వెళుతున్న చత్తీస్ గఢ్ కు చెందిన లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.కెసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# మద్యం మత్తులో ఇసుక లారీ డ్రైవర్లు..

## ● పట్టించుకోని పోలీసులు..

**మంథని ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
భారీ లారీల్లో ఇసుక తరలిస్తున్న వాహన డ్రైవర్లు మత్తులో జోగుతున్నా పట్టించుకునే వాళ్లు కరువయ్యారు.ముత్తారం మండలంలో ఉన్న ఇసుక క్వారీలో నిత్యం పెద్ద ఎత్తున లారీల ద్వారా రవాణా కొనసాగుతుంది. లారీ డ్రైవర్లు మద్యం మత్తులో ఇసుక వాహనాలు నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమడుతున్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా యదేచ్ఛగా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి .దీనితో లారీ డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతూన్నారు. ఎదురుగా వస్తున్న వాహనాల ను ఢీ కొడుతూ ఇబ్బందులకు గురి





చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పోలీస్ యంత్రాంగం మమ్ముల్ల మత్తు లో ఉండి ఏ మాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుంది. ముత్తారం మండల కేంద్రంలో రోజురోజుకీ విచ్చలవిడిగా మద్యం దుకాణాలు దర్శనమిస్తున్నాయి. మద్యం వ్యాపారం జోరుగా సాగేందుకు వైన్ షాప్ యజమాన్యం బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సదరు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు...

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో మరాట యోధుడు చత్రపతి శివాజీ 394వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.బెల్లంపల్లి బిజెపి హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని పురవీధుల్లో ఆయన విగ్రహాన్ని ఊరేగించారు.పట్టణంలోని కన్నాల ఫ్లైఓవర్ వంతెన వద్ద నుండి బజార్ ఏరియాలో గుండా కాంటా చౌరస్తా వరకు ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు శివాజీ ఒక గొప్ప బహుజన పోరాట యోధుడని,మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన ధీరుడని ఆయన కీర్తి ప్రతిష్టలను కొనియాడారు.నేటి ప్రభుత్వాలు శివాజీ పరిపాలనను ఆదర్శంగా తీసుకొని అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోడి రమేష్,దూది ప్రకాష్ పాల్గొన్నారు.



## భూపాలపల్లి పోలీసు శాఖ ట్రాఫిక్ అడ్వైజరీ ట్రాఫిక్ మళ్లింపును వాహనదారులు పాటించాలి

● జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 నినాదం న్యూస్ :** తెలంగాణలో అత్యంత ఘనంగా జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు తరలివచ్చే భక్తులకు జయశంకర్ జిల్లా పరిధిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు, భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా మీదుగా మహారాష్ట్ర వాహనాలతో పాటు, వివిధ జిల్లాల వాహనాలు, చేరుకోవడం, తిరుగు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో వాహనదారులు పోలీసులకు సహకరించాలని ఎస్పి కోరారు. ముఖ్యంగా ట్రాఫిక్ మళ్లింపును ప్రజలు, వాహనదారులు పాటించాలని పేర్కొన్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్ గడ్, పెద్దపల్లి, మంచిర్యాల, వివిధ జిల్లాల నుంచి వచ్చే ప్రైవేట్ వాహనాలు, కాటారం, చింతకాని క్రాస్ రోడ్ నుండి యామన్ పల్లి, పెగడపల్లి, సింగారం మీదుగా కాల్వపల్లి క్రాస్ నుంచి మేడారం, చేరుకుని, తిరుగు ప్రయాణంలో అదే రూట్ లో తమ గమ్యస్థానానికి చేరుకోవాలి, ఈ మార్గంలో ఆర్టీసీ బస్సులు మాత్రం కాటారం భూపాలపల్లి, గాంధీనగర్ క్రాస్, ఘనపూర్, జంగాలపల్లి, పసరా తాడ్వాయి మీదుగా మేడారం చేరుకుని తిరిగి ఇదే మార్గం గుండా తిరుగు ప్రయాణం చేస్తాయి. హన్మకొండ, వరంగల్, హైదరాబాద్ అదే రూట్ నుంచి వచ్చే వివిధ ప్రైవేట్ వాహనాలు ములుగు, పసరా మీదుగా మేడారం చేరుకుని మేడారం మార్గం వన్ వే ఉన్న నేపథ్యంలో నార్లపూర్, బయ్యక్కపేట, దూదేకులపల్లి రాం పూర్, భూపాలపల్లి రేగొండ మీదుగా వారి గమ్య స్థానాలకు చేరుకుంటారు, ఈ రూట్ లో కచ్చితంగా వన్ వెలో మాత్రమే వాహనాలు నడుస్తాయి. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా జిల్లా ప్రజలు వన్ వే వాహనాలకు ఎదురు ప్రయాణం చేయవద్దని ఎస్పి కోరారు. భూపాలపల్లి పట్టణం మరియు సమీప ప్రాంతాల ప్రజలు మేడారం జాతర కోసం ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేసే ప్రజలు, చెల్పూర్, గాంధీనగర్, ఘనపూర్, జంగాలపల్లి పసరా మీదుగా ప్రయాణం చేయాలని, తిరుగు ప్రయాణంలో వన్ వే మార్గంలో తమ గమ్య స్థానం చేరుకోవాలని వెల్లడించారు. మేడారం జాతర నేపథ్యంలో ఇసుక లారీ లకు అనుమతి లేదని ఎస్పి కిరణ్ ఖరే స్పష్టం చేశారు. భక్తుల భద్రత లక్ష్యంగా పోలీసులు, పనిచేస్తున్నారని, ప్రజలు, వాహనదారులు పోలీసులకు సహకరించాలని, అత్యవసర పరిస్థితిలో పోలీసులకు గానీ సమాచారం లేదా డయల్ -100 కు ఫోన్ చేయాలని ఎస్పి తెలిపారు.

# పదవీ బాధ్యతలు చేపట్టిన మాలోత్ నెహ్రూనాయక్

**డోర్నకల్ ఫిబ్రవరి 19(నినాదం న్యూస్)**
మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం లోని కొరివి మండలా వాసి అయినా మాలోత్ నెహ్రూ నాయక్ కాంగ్రెస్ పార్టీలో ఎంత కష్టపడ్డాడో అందరికీ తెలిసిన విషయమే డోర్నకల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తుంది అనే ఆకాంక్షతో కాంగ్రెస్ పార్టీ నీ కాపాడుకుంటూ సేవ కార్యక్రమాలు చాలా చేశారు తన సొంత నిధులతో చాలా గ్రామాల్లో గుడులకు విరాళాలు కూడా అందించారు రాష్ట్ర ప్రభుత్వం టికెట్ ఆయనకు ఇవ్వకుండా డాక్టర్ రామచంద్రనాయక్ కి ఇచ్చిన సరే అధిష్టానం మాట మేరకు కలిసి పనిచేసి కాంగ్రెస్ పార్టీ



గెలుపులో తను కూడా భాగస్వామ్యం అయ్యాడు ఆయన చేసిన సేవా కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ సభ్యుడుగా అవకాశం కల్పించింది ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి అనంతరం ఈరోజు హైదరాబాద్ ఎర్రమంజిల్ లో ఉన్న తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ ఆఫీసులో పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ డైరెక్టర్ గా భాద్యతలు చేపట్టారు ఈ కార్యక్రమములో రాష్ట్ర ఫైనాన్స్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య మరియు ఫైనాన్స్ శాఖ అధికారులు పాల్గొన్నారు.




## జాతీయ కరాటే పోటీల్లో హర్షవర్ధన్‌కు బంగారు పతకాలు...

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 19 ( నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పత కాలు సాధించాడు.ఈ నెల 18వ తేదీ ఆదివారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో 2వజాతీయ స్థా యి ఇన్విటేషన్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో జి హర్షవర్ధన్ కట 12 సంవత్సరాల వి భాగంలో బంగారుపతకం,కుమ్మిత్ విభాగంలో బంగారు పతకాలు సాధించాడు.ఐపీఎస్ పాఠ శాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్వీయ రక్షణకు,ఆత్మరక్షణకు కరాటే అవసరమన్నారు.

## అంగన్వాడి ఉద్యోగుల బదిలీలు వెంటనే అమలుపర్చాలి



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** జిల్లాలో అంగన్వాడి ఉద్యోగుల బదిలీలు,పదోన్నతులు వెంటనే అమలు పరచాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత సంవత్సరంలో దరఖాస్తులు తీసుకున్న అధికారులు ఇప్పటివరకు ఆ ప్రక్రియని పూర్తి చేయలేదని,ఈ విషయంలో అధికారులు ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు.ఇప్పటికైనా బదిలీలు,పదోన్నతులు ఆలస్యం చేయకుండా వెంటనే అమలు చేయాలని,అదే విదంగా బదిలీల్లో ఏలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన ఉద్యోగులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో ఆందోళన పోరాటాలు చేస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంకె రవి,శారద,ప్రవీణ,దుర్గ,మణిమాల,లక్ష్మి పాల్గొన్నారు.

## రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్‌లో జిల్లాకు అవకాశం



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** 2024,2028 సంవత్సరానికి గాను రాష్ట్ర కమిటీని జోగులాంబ గద్వాల్ జిల్లాలో ఎన్నుకున్నారు.తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అబ్జర్వర్ గా పి అచ్యుత్ రెడ్డి,ఎన్నికల రిటర్నింగ్ అధికారి గా లాయర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో 28జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ఈ ఎన్నికల్లో పాల్గొన్నారు.తైక్వాండో అసోసియేషన్ నియమాల ప్రకారం ఈ ఎన్నికలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు తైక్వాండో రాష్ట్ర సంఘం ఉన్నత పదవులు ఇచ్చి గౌరవించింది.మాస్టర్ జిల్లపల్లి వెంకటస్వామి ని తెలంగాణ రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ టెక్నికల్ కమిటీ చైర్మన్ గా నియమించి గౌరవించారు.అదేవిధంగా టెక్నికల్ డైరెక్టర్ గా అజయ్,ఎగ్జిక్యూట్ మెంబర్ గా వీరేష్ లకు అవకాశం కల్పించారు.



## జిల్లా అధికారులతో కలెక్టర్ సంయుక్త సమావేశం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 నినాదం న్యూస్**
పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణ సన్నదత నేపథ్యంలో బాగంగా అన్ని శాఖల అధికారులు వారి వారి సిబ్బంది జాబితా అందజేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో సిబ్బంది జాబితా అందచేయుట, ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారం తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల్లోని అన్ని స్థాయిల సిబ్బంది వివరాలు అందజేయాలని చెప్పారు. ఎలాంటి మినహాయింపు లేదని తప్పనిసరిగా అందరి సిబ్బంది జాబితా అందజేయాలని చెప్పారు. జాబితా ఇవ్వకుంటే సంబంధిత శాఖల అధికారులపై ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వేతనాలు పొందుతున్న ప్రతి సిబ్బంది వివరాలు ఇవ్వాలని, ఇందుకొరకు ట్రెజరీ కార్యాలయం నుండి జాబితా సేకరించాలని ఆయన సూచించారు. నూరు శాతం డేటా అందజేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి సోమవారం ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారంపై సమీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు సమయపాలన పాటించాలని చెప్పారు. మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ హైదరాబాద్ లో నిర్వహించు ప్రజావానికి మన జిల్లా నుండి 464 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. వీటిలో 262 దరఖాస్తులు సింగరేణి కి సంబంధించినవి కాగా మిగిలిన 202 దరఖాస్తులు ఆయా శాఖలకు సిఫారసు చేశామని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. దరఖాస్తు దారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో పారిశుద్ధ్య నిర్వహణకు తరలివెళ్లిన బల్దియా సిబ్బంది



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
మేడారం మహా జాతర సందర్భంగా పారిశుద్ధ్య సేవల నిర్వహణ కు బల్దియా కు చెందిన పారిశుద్ధ్య సిబ్బంది సోమవారం బస్సుల్లో తరలివెళ్లారు.
ఈ సందర్భం గా సిబ్బంది కోసం ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన బస్సులను నగర మేయర్ గుండు సుధారాణి సోమవారం ప్రధాన కార్యాలయ ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం మేయర్ మాట్లాడుతూ మేడారం మహా జాతర సందర్భంగా జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం పారిశుద్ధ్య సేవలు అందించడానికి బల్దియా నుండి సిబ్బందిని పంపించడం ఆనవాయితీ గా వస్తుందని, ప్రజారోగ్య విభాగం నుంచి 550 మంది పారిశుద్ధ్య కార్మికులు, 30 మంది జవాన్లు,6 శానిటరీ ఇన్స్పెక్టర్లు. 2 శానిటరీ సూపర్వైజర్లు, చెత్త సేకరణ కోసం 30 స్వచ్ఛ ఆటోలు, మూడు ట్రాక్టర్లు,1 టిప్పర్, ఒక డోజర్, అర్బన్ మలేరియా నుంచి ఒక హెల్త్ ఇన్స్పెక్టర్, 5 గురు హెల్త్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ విభాగం నుండి ఈ ఈ, డీ ఈలు, ఏ ఈలు వెళ్లనున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, సి ఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్ సానిటరీ సూపర్వైజర్లు సాంబయ్య, నరేందర్, భాస్కర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలి

● జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ముందస్తు ప్రణాళిక రూపొందించు కోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హైదరాబాదు నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజు ఎన్నికల అధికారులు లోకేష్ కుమార్లతో కలిసి జిల్లా కలెక్టర్లతో పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లను సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు సిబ్బందిని సిద్ధం చేయాలని అందుకు కావలసిన డాటా ఎంట్రీ ఆపరేటర్లకు విధులు కేటాయించాలని సిపిఓను ఆదేశించారు. అలాగే ఈ నెల 19వ తేదీ నుండి 25వ తేదీ వరకు స్వీప్ ప్రోగ్రాములు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. కళాశాలలో అంబాసిడర్లను ఎంపిక చేయాలని ప్రచార కార్యక్రమాలను విస్తృత పరచాలని, రికార్డు పరంగా చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. నియోజకవర్గం వారీగా మ్యాపులు రూపొందించాలని ఎన్నికల విభాగం అధికారులకు సూచించారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణకు శిక్షణ తరగతులు చేపట్టాలని మహబూబాబాద్ నియోజకవర్గానికి ఆరుగురు డోర్నకల్ నియోజకవర్గానికి మరో ఆరుగురు మాస్టర్ ట్రైనర్స్ ఏర్పాటు చేయాలని ఇంచార్జ్ డిఈఓకు ఆదేశించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని సహకారంతో సీనియర్ సిటిజన్స్, పిడబ్ల్యుడి, థర్డ్ జెండర్స్ హై రిస్క్ మహిళలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, డిఆర్డిఓ పురుషోత్తం, సిపిఓ సుబ్బారావు, ఎన్నికల విభాగం తహసిల్దార్ పవన్ కుమార్, మాస్టర్ ట్రైనర్స్ రాములు, ప్రవీణ్, ఎన్నికల విభాగం సిబ్బంది రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ టర్న్ ఔట్ పెరిగేలా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి

● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



**జగిత్యాల, ఫిబ్రవరి 19(నినాదం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమాల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ ఓటర్ల నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ ఓటరు జాబితా రూపొందించామని, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా నూతనంగా నమోదైన ఓటర్ల జాబితా వివరాలను మరోసారి ధ్రువీకరించుకోవాలని ఆయన సూచించారు. పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించడం జరిగిందని ఓటరు జాబితాలో వచ్చే మార్పులపై ఎప్పటి కప్పుడు స్థానిక రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వినూత్న రీతిలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో ఒకే కుటుంబంలోని ఓటర్లు వివిధ పోలింగ్ కేంద్రాలలో నమోదు అయిన వారిని ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఫారం 8 ద్వారా పోలింగ్ కేంద్రం మార్చుకోవడానికి దరఖాస్తు చేసుకోవడం జరుగుతున్నదని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ దివాకర, కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్, జగిత్యాల ఇంఛార్జి ఆర్డీఓ ఎస్ డి ఎస్ శ్రీనివాస్, తహశీల్దార్లు వరందన్, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర పనులను పరిశీలించిన ఏసిపి శ్రీనివాస్ జీ

● ప్రశాంతమైన వాతావరణంలో జాతర జరుపుకోవాలి

● సమ్మక్క సారక్క జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఏసిపి



**జమ్మికుంట, ఫిబ్రవరి19( నినాదం న్యూస్ ):** హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రంగనాయకుల గుట్ట దగ్గర గల సమ్మక్క సారలమ్మ జాతర పనులను హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి పరిశీలించారు.. నాలుగు సమ్మక్క సారలమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు.. దూర ప్రాంతం నుంచి వచ్చే భక్తులకి తాగునీరు, ప్రయాణ సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, ప్రాథమిక వైద్య సౌకర్యాలను అందించుటకు ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.. అనంతరం జాతరకు సంబంధించిన పోస్టర్ ని ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో సిఐ రమేష్,ఎండోమెంట్ ఆఫీసర్ సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ మూగల రాజి రెడ్డి, వైస్ చైర్మన్ గలీబ్ నరేష్, డైరెక్టర్లు గడ్డం రాఘవేంద్ర, కుర్ర శ్రీనివాస్ గౌడ్, మిడిదొడ్డి రాజు, దుకిరే నానాజీ, ఏనుగు తిరుపతి రెడ్డి, సురకంటి తిరుపతి రెడ్డి, జంగోని రాజు, తొగరు సంపత్, చల్లూరి విష్ణువర్ధన్, ఉమాశంకర్, మహంకాళి కోంరయ్య, సదానందం, కొలిపాక రమేష్, సురేష్ సుంకరి రాజేందర్, ఏర్ర ప్రియాంక, సొల్లు హైమవతి తదితరులు పాల్గొన్నారు.

## డిటిసిగా భాద్యతలు చేపట్టిన పురుషోత్తం

**కరీంనగర్, ఫిబ్రవరి 19(నినాదం న్యూస్ )**
ఉమ్మడి జిల్లా డిటిసి గా సోమవారం రోజున కొత్తగా బాధ్యతలు చేపట్టిన డిటిసి పురుషోత్తం ను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు మోదటగ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించిన నాయకులు,సి రాజొద్దీన్,షేఖిల్,మహమ్మద్ భారీ,బషీర్, అక్బర్ తదితరులు.పాల్గొన్నారు.



# పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

● జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష




**జగిత్యాల, ఫిబ్రవరి 19(నినాదం న్యూస్):** మార్చి 3 నుండి 5 వరకు జరుగనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతీ చిన్నారికి రెండు చుక్కల పోలియో మందును వేయడంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కల పోలియో డ్రాప్స్ 0 నుండి 5 సంవత్సరాల చిన్నారులకు తప్పనిసరిగా వేయాలని అన్నారు. 3 వ తేదిన బూత్ స్థాయిలో వేయడం జరుగుతుందని, 4,5 తేదీలలో ఇంటింటికి తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 0-5 వయస్సు గల చిన్నరులు 91,234 మంది ఉన్నారని, వారందరికి ఏ ఒక్కరు తప్పిపోకుండా పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయాలని అన్నారు. ఇందుకు గాను గ్రామీణ ప్రాంతంలో 432, పట్టణ ప్రాంతంలో 75 బూత్ లను, గ్రామీణ ప్రాంతంలో మొబైల్ టీం లు 17, పట్టణ ప్రాంతంలో 5 మొబైల్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని, పోలియో చుక్కలు వేసేందుకు 4 గురు చొప్పున 2,028 మందిని బూత్ స్థాయి టీంలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 210 హై రిస్క్ ప్రాంతాలలో 1906 మంది చిన్నారులను గుర్తించడం జరిగిందని తెలిపారు. 3 వ తేదీన జరిగే బూత్ స్థాయి పోలియో చుక్కలు ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహణకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పాఠశాల విద్యార్థులచే ర్యాలీలు నిర్వహించాలని, రెండు రోజుల ముందు నుండి గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అవసరమైన బ్యానర్లు, ప్రచార సామగ్రిని ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, అంగన్ వాడీ కేంద్రాలలోని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. మార్చి 1 నుండి 5 వ తేదీ వరకు విద్యుత్ సరఫలో అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ల పరిధిలో ఏర్పాటు చేస్తున్న బూత్ లు ఇంటింటి పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొని వంద శాతం జరిగే విధంగా ఏర్పాట్లను పర్యవేక్షించాలని అన్నారు. ప్రయాణ సమయంలో ఉన్న చిన్నారులకు ఆయా బస్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల బూత్ లలో పిల్లలకు పోలియో చుక్కలు వేసే విధంగా ఏర్పాట్లు చేపట్టాలని జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్టీసి డిపో మేనేజర్లను ఆదేశించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ స్వచ్ఛంధ సంస్థలు సహకారం అందిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీధర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సంప్రదాయాలను పునరుద్ధరించిన గొప్ప పాలకుడు శివాజీ...

● బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి...



**పరకాల ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్) :** చత్రపతి 395వ జయంతి సందర్భంగా పరకాల పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యములోశివాజీ మహారాజ్ విగ్రహానికి విశ్వహిందూ పరిషత్ పరకాల కన్వీనర్ గండ్ర శ్రీనివాస్ రెడ్డి పూలమాలవేసి జయంతి వేడుకలు ప్రారంభించారు .ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి మాట్లాడుతూ శివాజీ గొప్పతనాన్ని గుర్తు చేస్తూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 19న చత్రపతి శివాజీ ఉత్సవాలు దేశంలో ఘనంగా నిర్వహించుకుంటామని శివాజీ నీ ప్రతి ఒక్క భారతీయుడు గుర్తు చేసుకుంటే సనాతన హిందూ ధర్మం ఎంత బలిష్టంగా ఉందో తెలుస్తుందని అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ మొఘలుల దురాగతాలకు వ్యతిరేకంగా నిలబడి, కోర్టులో హిందూ సంప్రదాయాలను పునరుద్ధరించిన గొప్ప పాలకుడు. అతను స్వేచ్ఛ కోసం నిలబడటానికి మరియు సహకరించడానికి ఇతరులను కూడా ప్రేరేపించాడు. అతని విలువలు ధైర్యసాహసాలు ప్రతి భారతీయుడు నేర్చుకోవాలని దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని పిలుపునిచ్చిన శివాజీ లాంటి యోధుడి జీవిత చరిత్ర తెలుసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవునూరి మేగ నాథ్,జిల్లా ప్రధనకార్యదర్శి ఆర్పి జయంత్ లాల్ ,జిల్లా నాయకులు సిరంగి సతీష్ ,కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి ,పట్టణ ప్రధానకార్యదర్శి గాజుల నిరంజన్ ,ఉపాధ్యక్షులు సంగ పురుషోతం ,సీనియర్ నాయకులు దంచనాల సత్యనారాణయన ,మాజీ ఉప సర్పంచ్ దండ్ సురేష్ ,బూత్ అధ్యక్షులు పిట్ట కిషోర్ ,బోలెడ్ల కృపెందర్ రెడ్డి, ఎబివిపి నగర కార్యదర్శి వావిలాల వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను నర్సరీలను అకస్మిక తనిఖీ..



**పరకాల ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్) :** పరకాల మండల పరిధిలోని పైడిపల్లి, నాగారం మరియు లక్ష్మీ పురం గ్రామాలలో నర్సరీ లను, అంగన్వాడీ సెంటర్లు మరియు పాఠశాలలను ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు ఆకస్మిక తనఖీ చేయడం జరిగింది. అనంతరం రికార్డులను పరిశీలించారు. నర్సరీ లో విత్తనాలు మొలకెత్తని బ్యాగులలో స్థానిక విత్తనాలు నాటాలని సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ మరియు పంచాయతీ కార్యదర్శులకు సూచించడం జరిగింది.అలాగే అంగన్వాడీ సెంటర్ లో పిల్లలకు మరియు గర్భిణీలకు సరియైన సమయంలో పౌష్టికాహారం సరఫరా చేయాలని ఆదేశించడం జరిగింది. పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఏర్పాటు చేయాలని ప్రధానోపాధ్యాయులకు చెప్పడం జరిగింది. గ్రామాలలో గ్రామపంచాయతీ రికార్డులు పూర్తిస్థాయిలో చేసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ భాస్కర్ ఏపీవో ఇందిరా పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్స్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ..



**పరకాల ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్) :** విశ్వబ్రాహ్మణ సంఘం నడికూడ గ్రామకమిటీ అధ్యక్షుడు ఎలకంటి రాజు పెద్ద నాన్న ఎలకంటి రాములు అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం హఠాత్తుగా మరణించడం జరిగింది. బాధిత కుటుంబాన్ని విశ్వబ్రాహ్మణ సంఘం నడికూడ మండల అధ్యక్షుడు కడివెండి నరేందర్ చారి ఆధ్వర్యంలో మృతుడు రాములు కు నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు బెజ్జంకి రాజేందర్ చారి, ప్రధాన కార్యదర్శి బండ్ల రాజు చారి, సహాయ కార్యదర్శి బండ్ల రమేష్ చారి, కార్యవర్గ సభ్యులు క్రిష్ణాది సాంబయ్య చారి, రవీందర్ చారి, కడివెండి బిక్షపతి చారి, రాజు చారి, తదితరులు పాల్గొన్నారు.



## మరువలేని మహావీరుడు ఛత్రపతి శివాజీ వేడుకలు

**మల్లాపూర్, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** మరువలేని మహా వీరుడు ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కొత్త దాంరాజ్ పల్లి లో శివాజీ కమిటీ ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అచంచలమైన దేశ భక్తుడిగా, శత్రువుకు తలవంచని వీరుడి గా, హిందూ ధర్మ పరిరక్షకుడిగా, పరమత సహనం గలిగిన ఉదారవాదిగా, గొప్ప మానవీయ విలువలకు ప్రతీకగా ఛత్రపతి శివాజీ మనకు కనిపిస్తాడని మరువలేని మహా వీరుడు ఛత్రపతి శివాజీ అని కమిటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ కమిటీ సభ్యులు బెజ్జరపు సంతోష్,నేవూరి శ్రీధర్, గజ్జి శ్రీనివాస్, బద్దం శ్రీనివాస్, గడ్డం నవీన్, నారాయణ, బద్దం రాం చందర్, దినేష్, ప్రభాకర్, గ్రామ యువకులు, మాజీ సర్పంచ్ గజ్జి గంగా రెడ్డి , మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బద్దం నర్సా రెడ్డి పాల్గొన్నారు

## మరాఠా పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ

చత్రపతి శివాజీకి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)** మొఘల్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మరాఠా వీరుడుగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ అని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా హుజరాబాద్ పట్టణంలోని బోర్నపల్లి రోడ్డున చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ స్త్రీలను గౌరవిస్తూ హిందూ ధర్మాన్ని కాపాడుతూ భారతదేశానికి మన్నెతెచ్చిన గొప్ప పోరాట వీరుడు అని నేటి యువత చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ మునిసిపల్ చైర్పర్సన్ గందె రాధిక శ్రీనివాస్ పలువురు కౌన్సిలర్లు ఉన్నారు.

## మున్సిపల్ సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించిన కమిషనర్



**జమ్మికుంట, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)** జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ తన సిబ్బందితో కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో 100% అన్ని రకాల బిల్లులను సిబ్బంది కచ్చితంగా వసూలు చేయాలని ఇందులో ఎవరికి ఎలాంటి మినహాయింపు లేదని ఆయన సిబ్బందికి తెలిపారు. ఇప్పటివరకు 65 శాతం మాత్రమే బిల్లులు సిబ్బంది వసూలు చేశారని మార్చి 31 లోగా 100% బిల్లులు వస్తువులు చేయాల్సిందే అని ఆయన సిబ్బందిని ఆదేశించారు. మున్సిపల్ సిబ్బందికి పట్టణ ప్రజలు సహకరించి 2023-2024 సంవత్సరానికి సంబంధించి మీరు చెల్లించాల్సిన ఇంటి పన్ను నల్ల పన్ను వ్యాపారానికి సంబంధించిన లైసెన్స్ ఫీజులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.



## ప్రభుత్వ పాఠశాలకు ఆర్వో వాటర్ ప్లాంట్

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రము లోని ప్రభుత్వ పాటశాల లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా విర్బాక్ యానిమల్ హెల్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి యొక్క సిఇఆర్ ఆక్టివిటీ యాక్టివిటీలో భాగంగా, 60 వేల రూపాయల విలువచేసే తాగునీటి యంత్రం ( ఆర్డి వాటర్ ప్యూరిఫై ) ని భీమదేవరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ యం ప్రభాకర్,కంపెనీ మేనేజర్ వి.మహేష్, ప్రతినిధులు కె.రాజ్ కమల్, కె.ప్రణయ్ పాల్గొన్నారు.

## ముల్కనూర్‌లో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్)**
మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి.చివరికి మనువాదుల కుట్రలకు బలైపోయిన బహుజన చక్రవర్తి శివాజీ మహారాజ్ 394 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఈ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగినది.వేడుకల్లో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ శూద్రుడు అయినందున బ్రహ్మనులు ఆయనకు పట్టాభిషేకం చేయమన్నారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కూడలిలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచడం జరిగింది.తెలంగాణ అంబేద్కర్ సంఘం మాజీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి అశోక్,దళిత నాయకులు,బొల్లంపల్లి రాజు,అంబాల రాజ్ కుమార్,తాల్లపల్లి ఐలయ్య,తాల్లపల్లి సదానందం గౌడగోపాల్,బొల్లంపల్లి రమేష,జుట్టు రమేష్,గాజుల ముత్యాలు యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ...



**పరకాల ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్) :** నడి కూడ మండలం వరికోల్ గ్రామంలో గౌడ కులస్తులకు కులదైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ కంఠమహేశ్వర స్వామి బోనాల పండుగ అంగరంగ వైభవంగా గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నూతనంగా దేవాలయం ఏర్పాటు చేసుకొని గత నాలుగు రోజులుగా జాతర నిర్వహించడం జరుగుతుంది. నూతనంగా నిర్మించిన గౌడ కులస్థుల దేవాలయంలో శ్రీ కంఠమహేశ్వరస్వామి సురమాంబా దేవి వనం ఎల్లమ్మ జమదగ్ని మహముని ల విగ్రహ ప్రతిష్టాపన, జల బిందెలతో అభిషేకాలు చేయడం,మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,సర్వాయి పాపన్న గీత పారిశ్రామిక సంఘం పరకాల నియోజవర్గ నియోజకవర్గ కన్వీనర్ పోశాల రమేష్ గౌడ్,ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ దాత, పోశాల సురేష్ గౌడ్, మహా అన్నదాన దాతలు గౌడ కుల పెద్ద మనిషి,పోశాల సమ్మయ్య గౌడ్ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ పోశాల అశోక్ గౌడ్,తాళ్లపల్లి రాజు గౌడ్ తాళ్ల పెల్లి మొండయ్య గౌడ్ పోశాల సంపత్ గౌడ్. బుచ్చయ్య తాళ్ల పెల్లి మురళి గౌడ్, పోశాల రాజు, తాళ్ల పెల్లి హరికృష్ణ గౌడ్ గౌడ సంఘ నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పదవుల కోసం కాదు.. పట్టణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరా..

● మాజీ ఎమ్మెల్యే మొలుగూరి..



**పరకాల ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్) :**
పదవుల కోసం కాదు, పరకాల పట్టణ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరానని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. సోమవారం పరకాల పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానించి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ పరకాల అభివృద్ధి కోసమే తాను కాంగ్రెస్ పార్టీలో చేరానని తన పదవుల కోసం పార్టీలో చేరలేదని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఉద్యమకారులకు న్యాయం చేస్తున్నాడు అందుకోసమే నాతోపాటు ఉన్న తెలంగాణ ఉద్యమకారులందరూ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సుముఖంగా ఉన్నారని వారందరితో చర్చించిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి తెలంగాణ ప్రజలకు ప్రజా సంక్షేమ పాలన దిశగా అడుగులు వేస్తున్నారని ఎన్నో సంక్షేమ పథకాలను వచ్చిన కొన్ని రోజుల్లోనే ప్రజలందరికీ అందించారని ఆయన ప్రజా పాలన లో భాగం అయ్యేందుకు ఆయనతోపాటు పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి నర్సంపేటను ఎన్నో రకాల అభివృద్ధి పరచారని పరకాలను కూడా అభివృద్ధి పరుస్తారని వారితో కలిసి పని చేసేందుకు పార్టీలో చేరానని అన్నారు.పరకాల మున్సిపల్ ఎన్నికల్లో 22 సీట్లకు 22 గెలిచే విధంగా కృషి చేస్తానని ,ఎంపీ ఎన్నికలలో ఎవరిని నిలపెట్టిన గెలిపించుకుంటానని తెలిపారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ అన్న అంటే నేనున్నానని ఆపదలో ఆదుకునే నాయకుడు పరకాల ప్రాంతని అభివృద్ధి చేసిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి కాంగ్రెస్ పార్టీలో చేరడం స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల కౌన్సిలర్ పంచగిరి జయమ్మ మాజీ ఎంపీపీలు ఒంటేరు రామ్మూర్తి, పావుశెట్టి సుకన్య ,లక్ష్మీపురం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని, మాజీ పీఏసీ చైర్మన్ పూజారి సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి

**చౌటుప్పల్ ఫిబ్రవరి 19(నినాదం న్యూస్ ):** చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ గత సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడంతో ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు అయోమయానికి గురవుతున్నారని అన్నారు గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు మాత్రమే నియమించారని నిధులు మాత్రం కేటాయించలేదని తక్షణమే గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు ప్రత్యేక నిధి కేటాయించాలని అన్నారు కాళీ ఖజానాతో గ్రామ పంచాయతీలు నిధులు లేక విలవిల బోతున్నాయని పరిపాలన అగమ్యగోచరంగా మారిందని అన్నారు రాబోయేది వేసవి కాలమని నీటి ఎద్దడి నుండి ప్రజలను కాపాడాలని నిధులను కేటాయించి పటిష్టమైన ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు పల్లెలు బాగుంటేనే రాష్ట్రం ప్రగతి పదం వైపు దూసుకెళుతుందని గుర్తు చేశారు.ఈ మండల



కమిటీ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం,పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు చిరిక సంజీవరెడ్డి, రాగిరి కిష్టయ్య మండల కమిటీ సభ్యులు మర్రి రాంరెడ్డి, పల్లె మధుకృష్ణ, పొట్ట శ్రీనివాస్,కొండే శ్రీశైలం, బోయ యాదయ్య,పల్లె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో 24న సంత్ సేవాలాల్ జయంతి



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19( నినాదం న్యూస్) :** మిర్యాలగూడ నియోజకవర్గంలో గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఈ నెల 24న అధికారికంగా నిర్వహించే విషయంపై రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో బంజారా పెద్దలు, ప్రముఖులతోఆర్డీఓ బిచెన్నయ్య అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాటాడారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు, ఎంపిడిఓలు గిరిజన పెద్దలు డిసిసి అధ్యక్షుడు కెశంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు డి. స్కైలాబ్ నాయక్, సిద్ధునాయక్, నూకల వేణుగోపాల్ రెడ్డి, దామరచర్ల జడ్పిటిసి లలిత హాతీరం, అడవిదేవులపల్లి ఎంపిపి బాలాజీనాయక్, మార్కెట్ మాజీ చైర్మన్ డిచిట్టిబాబునాయక్, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు డి ఎం.దశరధనాయక్, బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు బి.రతన్ సింగ్, టీడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మాన్యానాయక్, సిపిఐ నాయకులు డి. లింగానాయక్ నాగునాయక్, అశోక్ నాయక్, శీనునాయక్, పాండునాయక్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కోటి రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**చింతపల్లి ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్) :** మండలంలోని వివిధ గ్రామాల్లో సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేయడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మల్లారెడ్డిపల్లి, చింతపల్లి,తీదేడు, నెలవలపల్లి, ఉప్పరపల్లి,గౌరారం, వర్కాల , ధైర్యపూరితండ, ప్రశాంతపురి తండా, మదనాపురం చాకలిసేరుపల్లి ,పోలేపల్లి గోడకొండ్ల ,కురుమేడు, గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం, రైతుల పొలాలకు వెళ్లి దారుల నిర్మాణం కోసం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, దొంతం సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, ముచ్చర్ల యాదగిరి, ఉప్పు శ్రీశైలం,ఆర్ ఎన్ ప్రసాద్, ఎంపీటీసీ కళావతి దోతి రెడ్డి, అంగిరేకుల గోవర్ధన్, మాజీ ఎంపీపీ రవి నాయక్, కుంభం శ్రీశైలం గౌడ్, వంగాల రమేష్, డి శ్రీనివాస్ యాదవ్, కొప్పుల అశోక్ గౌడ్, హరి నాయక్, ఎస్ కే సలీం, కో ఆప్షన్ సభ్యుడు ఎండి జహంగీర్, కాసారం శ్రీనివాస్, గోవిందు యాదగిరి, గోవిందు రవి, ఎండి రియాజ్ పాషా, పోలగోని వినోద్ గౌడ్, ఎంపీడీవో సుజాత, పి ఆర్ డి ఈ జీవన్ సింగ్, విద్యుత్ ఏఈ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కులగణనపై అసెంబ్లీ తీర్మానం చారిత్రాత్మకం

- బీసీ లెక్కలకు భరోసాను కల్పించిన ప్రభుత్వం
- ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**చౌటుప్పల్ ఫిబ్రవరి 19(నినాదం న్యూస్ ):** గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం బీసీ కులాల లెక్కలు తీయడానికి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కులగణన పై కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మానాన్ని ఆమోదింప జెయడం చారిత్రాత్మక నిర్ణయంగా భావిస్తున్నామని ఈ తీర్మానం బీసీ కులాల లెక్కలకు భరోసాను కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కృషికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల మధు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కులగననపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో వరికుప్పల మధు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,కలిసి శాలువా పూలమాలలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కులగనన చేపడుతున్నందుకు రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు సమగ్ర కుల గణన తర్వాత నిర్వహించాలని వరికుప్పల మధు సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రులకు, కులగణనపై చర్చలో పాల్గొన్న శాసనసభ్యులకు, ఆమోదానికి మద్దతు తెలిపిన బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం, సిపిఐ పార్టీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# సీజ్ చేసిన మళ్లీ విక్రయిస్తున్న మందులు..

- డ్రగ్స్ ఇన్స్పెక్టర్ తనిఖీలు...
- గత మూడు రోజుల క్రితమే నాలుగు మెడికల్ షాప్లు సీజ్..
- సమాచారం మేరకు సురేష్ ఆర్థోపెడిక్ హాస్పటల్లో తనిఖీలు...



**కోదాడ, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని డాక్టర్ సురేష్ ఆర్థోపెటిక్ హాస్పిటల్ లో సోమవారం డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఆకస్మిక సురేందర్ తనిఖీ చేశారు. గత మూడు రోజుల క్రితమే హాస్పటల్లో నడుపుతున్న కీర్తన మెడికల్ షాప్ తో పాటు మరో మూడు మెడికల్ షాపులైనా నాగార్జున, కీర్తన, మహిత 2, తిరుమల మెడికల్ దుకాణాలు 18 రోజులు క్లోజ్ షాపులను అధికారులు సీజ్ చేశారు. అయినప్పటికీ హాస్పిటల్ లోని ఎమర్జెన్సీ వార్డులో మెడికల్ మందులు విక్రయిస్తూ ఉండడంతో డ్రగ్స్ ఇన్స్పెక్టర్ సమాచారం మేరకు తనిఖీ నిర్వహించారు. డ్రగ్స్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... మెడికల్ షాప్ సిజ్ చేసామని అయినప్పటికీ ఎమర్జెన్సీ వారిలో మందులు విక్రయిస్తూ ఉన్నారని, మందులు ఏ మెడికల్ షాపు నుండి తీసుకువచ్చారు, వాటికి సరైన బిల్లులు ఉన్నాయా లేవా, అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు. హాస్పటల్లో మందులు విక్రయించేందుకు అనుమతి లేదని అలా ఎవరైనా విగ్రహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదే క్రమంలో కోదాడలో మెడికల్ మాఫియా రాజ్యమేలుతుందని అనుమతులు లేని హాస్పటల్లో గ్రామీణ ప్రాంత ప్రజలను అధిక బిల్లులతో దోచుకు తింటున్నారని, సీజ్ చేసిన రెండు మూడు రోజులలో మళ్ళీ మెడికల్ షాపులో ఓపెన్ అవుతున్నాయని పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా డ్రెస్ ఇన్స్పెక్టర్ సానుకూలంగా స్పందించి తప్పనిసరిగా ప్రతిరోజు తనిఖీలు ఉంటాయని పేర్కొన్నారు.

## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

**మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19(నినాదం న్యూస్)**



చత్రపతి శివాజీ 394వ జయంతి ఉత్సవాలను ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హన్వాడ మండల పరిషత్ అధ్యక్షుడు ఏ బాలరాజ్ హాజరై శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం ఆరెకటిక మండల సంఘం అధ్యక్షుడు రవీందర్ జి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బాలరాజ్ మాట్లాడుతూ. సమ సమాజ నిర్మాణం కోసం శివాజీ పోరాటం మానవజాతికి స్ఫూర్తిని ఇస్తుందన్నారు. శివాజీ మహారాజ్ అన్యాయాలను అక్రమాలను ఎదిరించి ప్రజలకు సుపరిపాలన అందించారని అన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడి భావితరాలకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. మండల ఆరెకటిక సంఘం అధ్యక్షులు రవీందర్ జి మాట్లాడుతూ. చత్రపతి శివాజీ సేవలు చిరస్మరణీయమన్నారు. మొగల్ సామ్రాజ్యం చక్రవర్తి ఔరంగజేబు హింసలను ఎదిరించి హిందువులకు వెన్నెముకగా నిలిచారన్నారు. శివాజీ జయంతి పురస్కరించుకొని ఆరెకటిక సంఘం నాయకులు అన్వాడ నుంచి వేపూరు వరకు మోటర్ సైకిల్ ర్యాలీ గ్రామంలో ఏర్పాటు చేసిన రక్త రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు. రక్తదానం చేసిన శ్రీను శివరాజు నరసింహ నరేందర్ జీవులను అరకటిక సంఘం మండల అధ్యక్షుడు రవీందర్ జి అభినందించారు. ఈ కార్యక్రమంలో హన్వాడ సర్పంచ్ రేవతి సత్యం. నాయకులు కిరణ్ కృష్ణయ్య, నరేష్, రాజు, మైబు ,నరేష్, నర్సింలు, బాల ప్రసాద్, నరసింహ, గణేష్ ,శ్రీనివాసులు శ్రీనివాసులు నరేష్, శివరాజు, రాజు, నరేష్ ,రామోజీ ,నర్సింలు ,అశోక్ ,బాలాజీ ,మహేందర్ జి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ డిఇ వెంకటేశ్వర్లు సస్పెన్షన్?

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19( నినాదం న్యూస్)**



మిర్యాలగూడ టీఎస్పీడిసిఎల్ డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లును సస్పెండ్ చేస్తూ ట్రాన్స్కో సీఎండి సోమవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. ఇటీవల త్రిపురారం మండలంలో ట్రాన్స్ఫార్మర్ మరమతు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరా జరిగి ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఎల్సి తీసుకోవడంలో నిర్లక్ష్యం, వ్యవసాయానికి నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహించినందుకు గాను సస్పెండ్ చేసినట్టు తెలిసింది. త్రిపురారం మండల సబ్ స్టేషన్ వద్ద రైతులు రెండు రోజులపాటు విద్యుత్ సరఫరా కోసం పెద్ద ఎత్తున ధర్నా చేయడంతో ఆ విషయం సీఎండి దృష్టికి వెళ్ళింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన ఉన్నతాధికారులు సమగ్ర వివరాలను తెప్పించుకొని విచారణ జరిపి సస్పెండ్ చేసినట్లు సమాచారం. కాగా నల్గొండ సర్కిల్ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ కూడా షోకాజు నోటీసులు జారీ చేసినట్టు సమాచారం. ఈ విషయంపై డిఈ వెంకటేశ్వర్లు ను వివరణ కోరెందుకు ఫోన్లో యత్నించగా స్పందించలేదు. కింది స్థాయి అధికారులు, సిబ్బంది మాత్రం అంత చిన్న తప్పుకు సస్పెండ్ చేయాలని బదిలీ అయి ఉండవచ్చని పేర్కొంటున్నారు.

## కనిపించకుండా పోయిన సింగిల్ విండో డైరెక్టర్

- ఠాణాలో ఫిర్యాదు చేసిన తల్లి
- మిస్సింగ్ కేసు నమోదు

**మల్యాల, ఫిబ్రవరి 19(నినాదం న్యూస్ ):** మల్యాల సింగిల్ విండో డైరెక్టర్ గా మండలంలోని సర్వాపూర్ గ్రామం నుండి ప్రాతినిధ్య వహిస్తున్న ఆకుల నాగేష్ అనే వ్యక్తి కనిపించకుండా పోవడంతో అతన్ని కిడ్నాప్ చేసినట్లు అతని తల్లి సర్వాపూర్ మాజీ సర్పంచ్ ఆకుల గంగమ్మ మల్యాల పోలీస్ స్టేషన్ లో సోమవారం ఫిర్యాదు చేశారు. మల్యాల విండో చైర్మన్ పై సింగిల్ విండో లోని మెజార్టీ డైరెక్టర్లు ఇటీవల అవిశ్వాసం ప్రవేశపెట్టగా ఈనెల 24 చైర్మన్ విశ్వాస తీర్మానం ఎదుర్కోవాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో సింగిల్ విండో చైర్మన్ అవిశ్వాస ప్రక్రియ లో ఒకరైన నగేష్ కనిపించకుండా పోవడం పట్ల పలువురి పై అనుమానాలు వ్యక్తం చేస్తూ అతని తల్లి సర్వపూర్ మాజీ సర్పంచ్ గంగవ్వ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే వ్యవహారంలో ప్రమేయం ఉన్నవారిపై తక్షణమే చర్య తీసుకొని తమ కుమారుని వారి చెర నుండి విడిపించాలని నగేష్ తల్లి పోలీసులకు ఇచ్చిన పిర్యాదు లో పేర్కొన్నారు. అయితే నగేష్ తల్లి పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేయనుకోని దర్యాప్తు చేటున్నట్లు మల్యాల ఎసై అబ్దుల్ రహీం తెలిపారు. కాగా ఆవిశ్వాస తీర్మాణం నేపథ్యంలో విండో డైరెక్టర్ కనిపించకుండా పోవడం మండలంలో కలకలం రేపింది

## రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**చౌటుప్పల్ ఫిబ్రవరి 19( నినాదం న్యూస్) :** రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ డా, రావుల మాధవరెడ్డి సహకారంతో స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన జెల్ల సూర్యనారాయణ కు 15 వేల రూపాయలు ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ ఖయ్యుం నల్ల నరసింహ అందజేశారు. జెల్లా సూర్యనారాయణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా ఈ ఆర్థిక సహాయం అందించారు. ఖయ్యూం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్,గంగాపురం గంగాధర్, దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేష్ గ్రామ శాఖ అధ్యక్షులు చేవెల్లి శివకృష్ణ, మండల కార్యదర్శి ఎర్ర విక్రమ్ గౌడ్, యూత్ అధ్యక్షుడు ఢిల్లీ నాగరాజు రెడ్డి, సీనియర్ నాయకులు కందగట్ల చరణ్, తుడిమిల్ల సత్యనారాయణ, దేవరకొండ శ్రీకాంత్ చొప్పరి జనార్ధన్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్‌గా వీరస్వామి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19(నినాదం న్యూస్)**



మిర్యాలగూడ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా ఎల్.వీరస్వామి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపేటకు బదిలీపై వెళ్లారు. నారాయణపేట్ జిల్లా ఇన్చార్జి ఆర్టీవో గా పనిచేసిన వీరస్వామి బదిలీపై మిర్యాలగూడ కు వచ్చారు. వీరస్వామి స్వగ్రామం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కల్వకుర్తి మండలం కుర మొద్ద గ్రామం కాగా 2012లో ఉద్యోగంలో చేరారు. ఉమ్మడి మహబూబ్ నగర్ తో పాటు రంగారెడ్డి జిల్లాలలో విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిబంధనల ఖచ్చితంగా పాటించాలన్నారు వాహనాదారులు ఇన్సూరెన్స్, పర్మినెంట్లు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు తప్ప సరిగా లైసెన్స్ పొంది ఉండాలని కోరారు. గూడ్స్ వాహనదారులు ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రభుత్వానికి పన్ను చెల్లించాలన్నారు. భద్రతాపరమైన రేడియం స్టిక్కర్లు వేయించడం, ఫిట్నెస్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్, ట్యాక్స్ కు సంబంధించిన అన్ని ధృవీకరణ పత్రాలు కచ్చితంగా వాహనంతో పాటు ఉండాలన్నారు. లైసెన్స్ కలిగిన డ్రైవర్లకు మాత్రమే వాహనాలను అప్పగించాలన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా లైసెన్స్, హెల్మెట్ ను కలిగి ఉండాలన్నారు.



## హిందూ ధర్మాన్ని రక్షించుకోవాలి

● ఇమ్మడి సోమ నర్సయ్య

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 ( నినాదం న్యూస్)**
హిందూ ధర్మాన్ని రక్షించుకునే బాధ్యత ప్రతి హిందువుపై ఉందని ఉమ్మడి నల్గొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమ నరసయ్య అన్నారు. సోమవారం చత్రపతి శివాజీ 394 వ జయంతి సందర్భంగా హిందూ వాహిని నిర్వహించిన శోభా యాత్రను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందువులకు ఆరాధ్య దైవంగా చత్రపతి శివాజీ మహారాజ్ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. ఈ కార్య క్రమం లో హిందూ వాహిని జిల్లా ప్రముఖ్ కాసర్ల శ్రీకాంత్, విష్ణు, ముప్పారిష్ రెడ్డి, వెంకట్, సైదులు ,సంతోష్ తది తరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి పాలకమండలి కృషి చేయాలి



**చింతపల్లి, ఫిబ్రవరి 19 ( నినాదం న్యూస్) :** దేవాలయాల పాలకమండలి సభ్యులు దేవాలయాల అభివృద్ధి కోసం కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కోరారు. మండలంలోని గోడకొండ్ల గ్రామంలో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాల చైర్మన్ లు అంగిరేకుల గోపాల్, ఊరే లక్ష్మణ్ ల తో పాటు ఆయా ఆలయాల పాలకమండలి సభ్యులను సోమవారం మాల్ లో జరిగిన సమావేశంలో శాలువాలతో ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, డి .సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, అంగిరేకుల గోవర్ధన్ ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు పిపిగా కోదాడ వాసి పల్లె నాగేశ్వరరావు..



**కోదాడ, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** హైకోర్టు పిపి గా కోదాడ వాసి పల్లె నాగేశ్వరరావు నూతనంగా హైదరాబాదులో పదవి బాధ్యతలు చేపట్టినందుకు పిఏసిఎస్ డైరెక్టర్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సోమవారం అభినందనలు తెలియజేశారు. పాల్గొన్న వారిలో కోదాడ పిఏసిఎస్ వైస్ చైర్మన్ బుడిగం నరేష్, డైరెక్టర్ ప్రభాకర్ కమతం వెంకటయ్య, సత్యనారాయణ, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**కోదాడ, ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని హై ఎస్వీ స్కూల్ లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్వీ విద్యాసంస్థల చైర్మన్ ముత్తినేని సైదేశ్వరా వు,రిటైర్డ్ గెజిటెడ్ హెచ్.ఎమ్ ముత్తవరపు రామ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు... విద్యార్థుల ప్రతిభకు మార్కులు ఒక్కటే కొలమానం కాదని సమస్య పరిష్కారాలకు కావలసిన సామర్థ్యాలే ప్రధానమన్నారు. ఉపాధ్యాయులు విద్య తో పాటు జీవన నైపుణ్యాలను నేర్పించాలన్నారు. ఒత్తిళ్ళను అధిగమించేందుకు నిత్యం యోగ ధ్యానం సాధన చేయాలన్నారు. అపజయాలు జయాలకు




కారణం అవుతాయని అపజయానికి కుంగిపోవద్దని విద్యార్థులకు ఎస్వీ పాఠశాల గత 13 ఏళ్ళుగా పట్టణంలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ అగ్ర స్థానం లో నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎస్వీ విద్యాసంస్థల ఛైర్ పర్సన్ సంధ్యా, ప్రిన్సిపల్ వల్లి పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శెట్టిపాలెం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**మిర్యాలగూడ ఫిబ్రవరి 19 ( నినాదం న్యూస్):** వేములపల్లి మండల పరిధిలోని శెట్టిపాలెం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల లోని విద్యార్థినీ, విద్యార్థులు వివిధ ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకుల వేశాధారణ లతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ బషీరుద్దీన్, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, తెడ్ల రఘు, భవాని తదితరులు పాల్గొన్నారు.

## డి పి ఆర్ ఓ, ఏడి వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ నాయకులు

**నల్గొండ, ఫిబ్రవరి 19( నినాదం న్యూస్ ):** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డి పి ఆర్ ఓ, ఏడి వెంకటేశ్వర్లు ను సోమవారం తెలంగాణ స్మాల్ మీడియం డైలీ, పిరియాడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ నాయకులు కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోటగిరి దైవదినం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి .మక్సుద్,జిల్లా ఉపాధ్యక్షులు పుట్ల నాగేశ్వరరావు, పేర్ల వెంకటయ్య , వనమాల రాజు తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ రోడ్డు విస్తరణ పనులు క్రమ పద్ధతిలో చేపట్టాలి

● జిల్లా కలెక్టర్‌ను కోరిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19( నినాదం న్యూస్ )**
మిర్యాలగూడ పట్టణంలో జరుగుతున్న నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులను ఒక క్రమబద్ధీకరణలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో నుండి పెడుతున్న నేషనల్ హైవే పనులలో భాగంగా రోడ్డు విస్తరణకు సంబంధించి ఒక్కొక్క ప్రదేశంలో ఒక్కొక్క విధంగా విస్తరణ ను చేపడుతూ దుకాణదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అదే విధంగా త్రాగు నీటి పైపుల మీదుగా విధ్యుత్ స్థంబాలు వేస్తున్నారని, అలా కాకుండా నియమ నిబంధనల మేరకు విస్తరణ పనులను నిర్వహించాలని ఈ పనుల విషయంలో స్వయంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ను కోరినట్లు ఆయన తెలిపారు.



## 26న మెగా జాబ్ మేళా

**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 19( నినాదం న్యూస్ )**



ఈనెల 26 న నల్గొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి (టాస్క్), తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్ మెంట్ స్కిల్ సౌజన్యంతో రాష్ట్ర రోడ్లు ,భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో, జిల్లా యంత్రాంగం మెగా జాబ్ మేళను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారు 100 కు పైగా కంపెనీలు పాల్గొంటున్నాయని, ఈ కంపెనీలు సుమారు 5000 పైగా నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలు కల్పించనున్నాయని ఆమె వెల్లడిం చారు. ఈ జాబ్ మేళా ద్వారా కల్పించే ఉద్యోగాలకు హాజరయ్యే అభ్యర్థులు ఏదైనా డిగ్రీ /డిప్లమా/పీజీ/ ఫార్మా /ఎంబీఏ /ఎంసీఏ లలో ఏదో ఒకటి ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు.. ఉద్యోగార్థులు తప్పనిసరిగా వారి ధ్రువపత్రాలు, రెజ్యూమ్ కు సంబంధించి 5 సెట్లతో హాజరుకావాలని ఆమె కోరారు.

## ఎన్నికలలో సెక్టోరల్ అధికారులది కీలకపాత్ర

**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 19( నినాదం న్యూస్ )**
ఎన్నికలలో సెక్టోరల్ అధికారులది కీలకపాత్ర అని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హరి చందన దాసరి అన్నారు .సోమవారం అమె జిల్లా కలెక్టర్ కార్యాల యంలో ఉన్న ఉదయాదిత్య భవన్లో పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా నియమించబడిన సెక్టోరల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు .సెక్టోరల్ అధికారులు తక్షణమే వారికి కేటాయించిన సెక్టార్ల పరిధి లోకి వచ్చే అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఆయా పోలింగ్ కేంద్రాలలో ఉన్న కనీస సౌకర్యాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని అన్నారు . సెక్టోరల్ అధికారులు నిర్వహించే విధులపై అవగాహన కల్పించే నిమిత్తం శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ,ఇకపై నిరంతరం సెక్టోరల్ అధికారులతో సమీక్షించి ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓలు రవి, దామోదర్ రావు ,శ్రీరాములు పాల్గొన్నారు

